# 2022 వ్యవసాయ డేటా నిర్వహణ విధానం

జారీ చేసిన వారు :


తెలంగాణ ప్రభుత్వం

వ్యవసాయ & సహకార (ఎ&సి) శాఖ



జూలై 2022

# ప్రకటన

వ్యవసాయ డేటా నిర్వహణపై ముసాయిదా విధానాన్ని ఇందుమూలంగా ప్రభావితమయ్యే వ్యక్తులందరి సమాచారం నిమిత్తం ప్రకటించడమయింది. సదరు ముసాయిదా విధానము **2022** ఆగష్టు **6**వ తేదీ తర్వాత పరిగణలోనికి తీసుకోవడమవుతుందని ఇందుమూలంగా తెలియ చేయడమయింది.

ఏవేని సలహాలు లేదా ఆక్షేపణలను https://forms.gle/nLVwCSgn2rUuyfzw6 అనే ఆన్‌లైన్ నమూనా ద్వారా తగు విధంగా సమర్పించాలి. కామెంట్స్‌ను, "**2022** ముసాయిదా వ్యవసాయ డేటా నిర్వహణ విధానం కోసం సలహాలు" అనే అంశంతో consultant-itc@telangana.gov.inకు కాపీ పంపుతూ osd_itc@telangana.gov.in కు ఇన్ అనే ఐటిఇ&సి శాఖ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఓఎస్‌డి & డైరెక్టరు శ్రీమతి లంక రమాదేవి గారికి కూడా ఇ-మెయిల్ చేయవచ్చు. సదరు ముసాయిదా నియమాలకు సంబంధించి అందిన ఏదేని సలహా లేదా ఆక్షేపణలను పైన నిర్ధిష్టపరిచిన గడువుకు ముందే రాష్ట్ర ప్రభుత్వం పరిగణించవచ్చును.

దిగువ పేర్కొన్న నమూనా అనుసరించి డాక్యుమెంట్ రూపంలో (డాక్స్ లేదా పిడిఎఫ్) డాక్యుమెంట్ రూపంలో అన్ని కామెంట్లను, సలహాలను సమర్పించాలి.

| వ.సం | శీర్షిక, నిబంధన నెం, పేజి నెం | సలహాలు/ఆక్షేపణలు | ప్రతిపాదిత సవరణ |
|---|---|---|---|
| 1. | | | |
| | | | |
| | | | |

పై నమూనా ప్రకారం అందిన కామెంట్లు, సలహాలను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం పరిగణించనగును. మిగిలిన వాటిని చెల్లుబాటు కాని సమర్పణలుగా అన్నింటిని భావించబడును.

# విషయ సూచిక

ప్రస్తావన

| | | |
|---|---|---|
| 1. | ఉద్దేశ్యాలు, లక్ష్యాలు | 5 |
| 2. | వర్తింపు | 5 |
| 3. | నిర్వచనాలు | 6 |
| 4. | ఎడిఎంపి సూత్రాలు | 9 |
| 5. | వ్యవసాయ సమాచార వర్గీకరణ | 11 |
| 6. | సంయుక్త శాఖీయ కమిటీ | 12 |
| 7. | వ్యక్తిగత డేటా కలిగి వుండే వ్యవసాయ డేటాను ప్రాసెస్ చేసే ఉద్దేశ్యాన్ని వర్గీకరించడం. | 12 |
| 8. | వ్యవసాయ డేటా షేరింగ్ | 13 |
| 9. | వ్యవసాయ డేటాను నిర్వహించే ఏజెన్సీల కోసం ఎస్ఓపిలు. | 14 |
| | I. డేటా నిర్వహణ అధికారులు | 14 |
| | II. డేటా సర్వీస్ ప్రొవైడర్లు | 14 |
| | III. డేటా షేరింగ్ కోసం సాంకేతిక విధానాలు | 14 |
| | IV. ప్రవేశ సౌలభ్య నియంత్రణ | 15 |
| | V. డేటా సెట్ల నాణ్యత | 15 |
| | VI. గుర్తింపు లేకుండా అనామకీకరణ చేయడం | 16 |
| | VII. అమలు ఆవశ్యకతలు | 16 |
| | VIII.సామర్థ్య పెంపుదల | 16 |
| 10. | ఫిర్యాదుల పరిష్కారం | 17 |
| 11. | డేటా నిర్వహణ విధానం | 18 |
| 12. | మేథో సంపత్తి ఆస్తి హక్కుల (ఐపిఆర్) పరిరక్షణ | 19 |
| 1వ అనుబంధం: | వ్యవసాయ డేటా రకాలకు సంబంధించిన వివరణాత్మక జాబితా | 20 |
| 2వ అనుబంధం: | వ్యక్తిగత డేటాను కలిగివున్న వ్యవసాయ డేటాను ప్రాసెస్ చేసే ఉద్దేశ్యాన్ని వర్గీకరించడం. | 21 |

## పీఠిక

తెలంగాణ రాష్ట్రంలో 50 లక్షల మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి వున్నందున, జిఎస్‌డిపిలో దాదాపు 15 శాతం మేరకు అందిస్తున్నందున వ్యవసాయ రంగం అభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నది. సాగునీటి మౌలిక వసతులను పెంపొందించడం, రైతులకు ఇన్‌పుట్ సహాయాన్ని అందించడం, కొత్త వంగడాలను ప్రోత్సహించడం వంటి ప్రధాన పథకాల ద్వారా వ్యవసాయ రంగం స్థితిని ఉద్ధరించడానికి ప్రభుత్వం ఒక బహుముఖ విధానాన్ని అవలంబిస్తున్నది. డిజిటల్ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, ఎఐ, ఎంఎల్, ఐఓటి, డ్రోన్లు, ఉపగ్రహ ఛాయాచిత్రాలు వంటి అధునాతన సాంకేతికతలతో పాటు ఇతర సాంకేతికతల విస్తృత వినియోగాన్ని పెంపొందించడం ద్వారా రైతుల ఉత్పత్తి, ఉత్పాదకత, లాభదాయకత స్థాయిలపై మరింత ప్రభావాన్ని చూపడానికి ప్రభుత్వం ఆసక్తిని చూపిస్తున్నది. వ్యవసాయ వాల్యూ చెయిన్‌లోని అన్ని విభాగాలను పెంపొందించడానికి, రైతులకు మరియు వ్యవసాయ వ్యవస్థలోని భాగస్వాములందరికీ గణనీయమైన ప్రయోజనాలను తీసుకురావడానికి కొత్త సాంకేతికతలను వివరణాత్మక పద్ధతిలో అమలుపరచాలనేది దీని ఉద్దేశ్యం.

కొత్త సాంకేతికతలు విజయవంతంగా, విస్తృతంగా అమలు చేయడానికి అత్యంత కీలక వనరు డేటా అని నిరూపించబడింది. అందుచేత వ్యవసాయ రంగంలో విస్తృత శ్రేణి వినియోగ సందర్భాలకు మద్దతు ఇచ్చే మార్గాలలో వ్యవసాయ సమాచారాన్ని సేకరించడం, ప్రాసెస్ చేయడం, ఇతరులకు పంచడం, వినియోగానికి అనుకూలమైన, విధానపరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడమనేది ఒక ఆవశ్యకత. అదే సమయంలో రైతుల, ఇతర భాగస్వాముల హక్కుల పరిరక్షణ కూడా అధిక ప్రాధాన్యతను కలిగివుంటుంది. అటువంటి విధానపరమైన వాతావరణం లేనపుడు, ప్రభుత్వ మరియు ప్రయివేటు రంగంలోని సంస్థలు విస్తృతమైన సమాచారాన్ని రూపొందించడానికి, అటువంటి సమాచారాన్ని వినియోగించి కొత్త ఆవిష్కరణలను చేయగల ఇతర సంస్థలతో పంచుకోవడానికి సంకోచిస్తాయి. ఇది అనుకూలతలేని పరిస్థితికి దారితీసి, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వలన వాగ్దానం ఆశించే భారీ అవకాశాలను పోగొడుతుంది.

పై విషయం దృష్ట్యా, వ్యవసాయ వ్యవస్థలోని భాగస్వాములకు ముఖ్యంగా రైతులకు పూర్తి ప్రయోజనం కల్పించడం కోసం వ్యవసాయ సమాచార నిర్వహణకు సంబంధించిన ప్రక్రియలు, బాధ్యతలు,

ప్రమాణాలు, పద్ధతులను క్రమబద్ధీకరించాలని, క్రోడీకరించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. 2022, తెలంగాణ వ్యవసాయ సమాచార నిర్వహణ విధానం ఈ ఆవశ్యకతను సముచితంగా పరిష్కరించాలని ఉద్దేశిస్తున్నది.

## 1. ఉద్దేశాలు, లక్ష్యాలు

2022, తెలంగాణ వ్యవసాయ సమాచార నిర్వహణ విధానం యొక్క లక్ష్యం వ్యవసాయ రంగం పురోగతి కోసం వ్యవసాయ సమాచారాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, ఎల్లప్పుడూ వ్యక్తుల హక్కులను పరిరక్షించడం.

## 2. వర్తింపు

ఎ. ఈ విధానం క్రింది సంస్థలకు, వ్యక్తులకు వర్తిస్తుంది.

i. వ్యవసాయం, ఉద్యానవనం, ఇతర అనుబంధ కార్యకలాపాలు నిర్వహించే ప్రభుత్వ శాఖలు, సంస్థలన్నింటికి.

ii. ప్రభుత్వ సమాచార సాంకేతికత, కమ్యూనికేషన్ల శాఖ.

iii. వ్యవసాయ సమాచారాన్ని సమకూర్చేవారు, వినియోగదారులందరూ.

iv. వ్యవసాయ ఉద్యానవనాలలో పరిశోధన, ఆవిష్కరణలు నిర్వహించే సంస్థలన్నింటికీ.

v. వ్యవసాయ రంగంతో సంబంధమున్న ఎవరేని వ్యక్తుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించే, ప్రాసెస్ చేసే లేదా ఇచ్చి పుచ్చుకునే వ్యక్తులు, బృందాలు, సంస్థలన్నింటికీ.

బి. కాలానుగుణంగా ప్రకటించబడే భౌగోళిక ప్రాంతాలకు ఈ విధానం వర్తిస్తుంది.

సి) ప్రభుత్వం వ్యవసాయ కార్యకలాపాలతో అనుబంధించబడిన ఇతర శాఖలకు ఈ పాలసీ కాలానుగుణంగా వర్తింపబడేటట్లుగా పొడిగించవచ్చు.

డి) ఈ విధానం తెలంగాణ రాష్ట్రం లేదా కేంద్ర ప్రభుత్వం ప్రకటించబడిన ఏవేని చట్టాల నిబంధనలకు లోబడి వుంటాయి మరియు మార్పు చేయబడగలదు.

**3. నిర్వచనాలు**

ఈ విధానంలో "వేరే విధంగా పేర్కొనక పోతే తప్ప".

i. "వ్యవసాయ సమాచారం" అనగా వ్యవసాయ రంగంలో సృష్టించబడిన, సేకరించబడి, ప్రాసెస్ చేయబడిన, పంచుకోబడిన లేదా వినియోగించిన ఏదేని సమాచారం.

ii. "సంయుక్త - శాఖీయ కమిటీ (ఐడిసి") అనగా ఈ విధానంలోని **6**వ ఖండంలో నిర్దిష్టపరచిన విధంగా వ్యవసాయ శాఖ కమీషనర్ అధ్యక్షతన గల కమిటీ.

iii. "వ్యవసాయ సమాచారాన్ని సమకూర్చే వ్యక్తి (ఎఐపి)" అనగా ఈ విధానం ప్రకారం వ్యవసాయ సమాచారాన్ని సమకూర్చే, సృష్టించే, తాజాపరిచే, భద్రపరిచే, నిర్వహించే ఎవరేని వ్యక్తి (డేటా ప్రిన్సిపల్‌తో సహా), వ్యాపార సంస్థ లేదా ప్రభుత్వ మరియు ప్రయివేటు సంస్థ.

iv. "వ్యవసాయ సమాచార వినియోగదారు (ఎఐయు)" అనగా ఈ విధానంలో సమాచారం అవసరమయ్యే లేదా వినియోగించే ఎవరేని వ్యక్తి, వ్యాపార సంస్థ లేదా ప్రభుత్వ మరియు ప్రయివేటు సంస్థ.

v. "డేటా ప్రిన్సిపల్" అనగా వ్యక్తిగత సమాచారానికి సంబంధించిన సహజ వ్యక్తి.

vi. 'డేటా సర్వీసు ప్రొవైడర్ (డిఎస్‌పి)' అనగా ఈ పాలసీ యొక్క అనుబంధం-**II** లో పేర్కొన్న ఉద్దేశం నిమిత్తం ఎఐయులకు ఉపయోగపడే విధంగా డేటాబేస్‌లు లేదా డేటాసెట్లను సంకలనం చేయగలిగే సంస్థ.

vii. వ్యక్తిగత సమాచారానికి సంబంధించి "సమ్మతి" అనగా ఏదేని ఒప్పందం.

   i. సమ్మతి పూర్వకం అనగా **1872**, భారతీయ కాంట్రాక్ట్ చట్టంలోని **12**వ విభాగం క్రింద నిర్దిష్టపరచిన ప్రమాణాలకు అనుగుణంగా "అనుసరణ".

ii. నోటీసు : సమాచార పరిరక్షణ చట్టాలకు అనుగుణంగా అవసరమైన సమాచారం, ప్రధాన సమాచరం అందించబడిందా లేదా అనే దాని గురించి తెలియజేయడం.

iii. నిర్దిష్ట ప్రాసెసింగు ఉద్దేశానికి సంబంధించి సమాచారాన్ని సమకూర్చే వ్యక్తి సమ్మతి యొక్క పరిధిని నిర్ణయించగలరా అనే దాని గురించి నిర్దిష్టంగా తెలపడం.

iv. స్పష్టంగా ఇచ్చిన సందర్భంలో నిశ్చయాత్మక చర్య ద్వారా అర్థవంతంగా సూచించబడిందా లేదా అనే దానిని స్పష్టంగా తెలపడం.

v. ఉపసంహరణ సౌలభ్యం, అటువంటి ఉపసంహరణ సౌలభ్యం, సమ్మతి ఇవ్వడంలో గల సౌలభ్యంతో సరితూగ గలగాలి.

viii. “డేటా” అనగా మానవులు లేదా స్వయంచాలక సాధనాల ద్వారా కమ్యూనికేషన్, వివరణ, ప్రాసెసింగు కోసం అనువైన విధానంలో సూచించబడిన సమాచారం, వాస్తవాలు, భావనలు, అభిప్రాయాలు లేదా సూచనలు.

ix. “ప్రభుత్వం” అంటే, వేరే విధంగా నిర్దిష్టపరచితేనే తప్ప, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లేదా ఈ విధానం క్రింద విధులను నిర్వహించడం కోసం అధీకృతమైన ఏజన్సీలు.

x. “ఓపెన్ డేటా” అనగా ప్రభుత్వపు శాఖలు / సబార్డినేటు కార్యాలయాలు / సంస్థలు/ ఏజెన్సీల ద్వారా ప్రభుత్వ నిధులను వాడుకుని సృష్టించబడిన డిజిటల్ లేదా అనలాగ్ రూపంలో వున్న పంచుకోగలిగిన సున్నితత్వం కాని సమాచారం.

xi. “వ్యక్తిగత సమాచారం” అనగా ఏదేని లక్షణాలు, గుణగణాలు, విశేషాలు లేదా ఏదేని ఇతర అట్టి సహజ వ్యక్తి గుర్తింపుకు సంబంధించి, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా గుర్తించబడే సహజ వ్యక్తికి సంబంధించిన డేటా, ఇది ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్ లేదా ఏదేని అట్టి లక్షణాల ఏదేని కలయికతో ఏదేని ఇతర సమాచారం కలిగివుండి, ప్రొఫైలింగ్ కోసం అట్టి డేటా నుండి తీసుకున్న ఏదేని రాబట్టతగినది చేరివుండాలి.

xii. “సున్నితమైన వ్యక్తిగత సమాచారం” అనగా ఇటువంటి వ్యక్తిగత సమాచారం : (i) ఆర్థిక సమాచారం, (ii) ఆరోగ్య సమాచారం (iii) అధికారిక గుర్తింపు సమాఖ్య (iv) లైంగిక జీవితం, (v) లైంగిక ధోరణి (vi) బయోమెట్రిక్ సమాచారం (vii) జన్యు సమాచారం (viii) ట్రాన్స్‌జెండర్ స్థితి, (ix) ఇంటర్ సెక్స్ స్థితి (x) కులం లేదా తెగ, (xi) మతపరమైన లేదా రాజకీయ విశ్వాసం లేదా అనుబంధం (xii) ఐడిసి ద్వారా సున్నితమైన వ్యక్తిగత సమాచారంగా వర్గీకరించబడిన ఏదేని ఇతర సమాచారంగా గుర్తించబడి, సంబంధించిన లేదా ఏర్పాటు చేయబడినది.

xiii. “ప్రామాణిక నిర్వహణ పద్ధతి” : ఈ విధానం సరియైన విధంగా అమలుపరచడం కోసం ఐడిసి జారీ చేసిన నిర్దేశాలు, పద్ధతులు, ఉత్తమ మెళుకువలు, మార్గదర్శకాలు లేదా సూచనలు.

xiv. “ప్రాసెసింగ్” అనగా వ్యక్తిగత సమాచారంపై నిర్వహించే ఏదేని కార్యకలాపం లేదా కార్యకలాపాల సమూహం. ఇందులో సేకరణ, రికార్డింగు, సంస్థ, ఏర్పాటు నిర్మాణం, నిల్వ, అనుకరణ, మార్పు, తిరిగిపొందడం, వినియోగం, సమలేఖనం లేదా కలయిక, ఇండెక్సింగ్, పంపిణీ ద్వారా వెల్లడి, వ్యాప్తి లేదా ఇతర విధంగా అందుబాటులో ఉంచడం, పరిమితి, చెరిపివేయడం లేదా నాశనం చేయడం చేరివుంటాయి.

xv. “పాటింపు అధికారి” అనగా ఎఐపిలు, ఎఐయుల ద్వారా నియమించబడి సమాచార సాంకేతికత, కంప్యూటర్ సిస్టమ్స్, డేటా సైన్స్, సమాచార పరిరక్షణ లేదా గోప్యత రంగాలలో అనుభవం కలిగిన వ్యక్తి. అతను ఈ విధానంలోని తన కార్యకలాపాలను నిర్వహించడానికి బాధ్యత వహిస్తాడు.

xvi. “డేటా మేనేజ్‌మెంట్ అధికారులు” అనగా సమాచార సాంకేతికత, కంప్యూటర్ సిస్టమ్స్, డేటా సైన్స్, సమాచార పరిరక్షణ, డేటా బేస్ టెక్నాలజీస్, వ్యవసాయ రంగాలలో ప్రత్యేక అవగాహన కలిగి ప్రభుత్వ శాఖ లేదా ఏజెన్సీ ద్వారా నియమించబడిన నోడల్ అధికారి. ఈయన శాఖ లేదా ఏజెన్సీ యొక్క సమాచార సంబంధిత

కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ వ్యవసాయ సమాచారంతో వ్యవహరించే అధికారులందరికీ మార్గదర్శకాలను ఇవ్వడానికి బాధ్యత వహిస్తాడు.

xvii. "హోదా కల్పించబడిన అధికారి" అనగా వ్యక్తిగత-యేతర వ్యవసాయ సమాచారం పంచుకోవడంపై విధానాన్ని నిర్దేశించే సంబంధిత ఏజెన్సీలోని హోదా కల్పించబడిన అధికారి.

## 4. ఎడిఎంపి సూత్రాలు

ఈ విధానం అమలు క్రింది సూత్రాల ద్వారా మార్గ నిర్దేశం చేయబడుతుంది.

### 1. నోటీసు :

నిర్దిష్ట ప్రయోజనం నిమిత్తం వ్యక్తిగత సమాచారాన్ని సేకరించడానికి పూర్వం, డేటా ప్రిన్సిపాల్‌లకు స్పష్టమైన, ప్రస్ఫుటమైన నోటీసును జారీ చేయాలి. అట్టి గోప్యత నోటీసు క్రింది సమాచారాన్ని కలిగివుండగలదు.

ఎ. ఏ ఉద్దేశం నిమిత్తం వ్యక్తిగత సమాచారాన్ని ప్రాసెస్ చేయడం జరుగుతుంది.

బి. వ్యక్తిగత సమాచారాన్ని సేకరించే డేటా ప్రొవైడర్ యొక్క గుర్తింపు, కాంటాక్ట్ వివరాలు.

సి. అతను / ఆమె సమ్మతిని ఉపసంహరించుకోవడానికి డేటా ప్రిన్సిపాల్‌కు వుండే హక్కు ; అట్టి ఉపసంహరణకు గల పద్ధతి.

డి. ఇతర డేటా ప్రొవైడర్లు లేదా డేటా వినియోగదారులో ఒకవేళ వర్తింపు అయితే వ్యక్తిగత డేటాను పంచుకోవడంతో పాటుగా వ్యక్తులు లేదా సంస్థలు వారిని సంప్రదించే వివరాలు.

ఇ) వ్యక్తిగత సమాచారాన్ని అట్టిపెట్టుకోదలచిన సమయం లేదా అట్టిపెట్టుకునే సమయం తెలియనపుడు, అట్టి సమయాన్ని నిర్ధారించే పద్ధతి.

### 2. వ్యక్తిగత సమాచారం యొక్క సమ్మతి ఆధారిత ప్రాసెసింగు, పంచుకోవడం

నిర్దిష్ట సమాచారాన్ని ప్రాసెస్ చేయడాన్ని ప్రారంభించే ముందు, డేటా ప్రిన్సిపాల్ సమ్మతి అవసరం. ఒక నిర్దిష్ట ప్రయోజనం నిమిత్తం సేకరించిన వ్యక్తిగత సమాచారాన్ని డేటా

ప్రిన్సిపాల్ అనుమతి పొందిన తరువాత మాత్రమే ఏదైనా ఇతర అనుమతించదగిన ప్రయోజనం నిమిత్తం ఉపయోగించవలెను.

## 3. వ్యక్తిగత సమాచారంతో కూడిన వ్యవసాయ సమాచారాన్ని ప్రాసెస్ చేయడం కోసం ఉద్దేశ్య ఆధారిత పరిమితి

ఈ పాలసీ క్రింద వ్యక్తిగత సమాచారాన్ని ప్రాసెస్ చేయడమనేది పాలసీ యందు నిర్దేశించిన ప్రయోజనాల కోసం మాత్రమే నిర్వహించాలి. ఏదైనా అదనపు ప్రయోజనాల నిమిత్తం వాడాలంటే డేటా ప్రిన్సిపాల్ సమ్మతించాలి. అట్టి అదనపు ప్రయోజనాలు ఈ పాలసీకి అనుబంధమైన విధుల నిర్వహణ కోసం అనుపాతంగాను, అవసరమైనదిగాను వుండాలి.

## 4. సేకరణ ఆధారిత పరిమితి

వ్యక్తిగత సమాచార సేకరణ న్యాయబద్ధంగానూ, చట్టబద్ధంగానూ వుండి, అనుబంధం-II లో నిర్దిష్టపరచిన ప్రయోజనాల నిమిత్తం మాత్రమే పరిమితం చేయబడాలి.

## 5. వ్యవసాయ సమాచారం ప్రాసెస్ చేయడంలో బాధ్యత, జవాబుదారీతనం

ఈ పాలసీ క్రింద ప్రతీ ఎఐపి, ఎఐయు, డిఎస్‌పి పాలసీ షరతుల ప్రకారం తమ విధులను నిర్వర్తించడానికి ఒక పాటింపు అధికారిని నియమించాలి.

## 6. బాధ్యతాయుతమైన పంపకంతో యాక్సెస్ సౌలభ్యం

వినూత్న సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి, స్టేక్ హోల్డర్లకు ప్రయోజనం చేకూర్చడానికి, వాటి విస్తరణను వేగవంతం చేయడానికి వ్యవసాయ సమాచారం ఎఐయులు, డిఎస్‌పిలు సులభంగాను, అనుకూలవంతంగాను పొందగలగాలి. అటువంటి యాక్సెస్ సౌలభ్యం ఈ పాలసీలో నిర్దిష్టపరచిన సమాచార పరిరక్షణ ఆవశ్యకతలతో సమతౌల్యం చేయాలి.

7. వ్యక్తిగత సమాచారం నాణ్యత, దిద్దుబాటు హక్కు

డేటా ప్రిన్సిపాల్‌కు వారి వ్యక్తిగత సమాచారం సులభంగా అందేటట్టు చూడాలి. వారు వ్రాతపూర్వక వినతిని చేసినట్లయితే, వాటి ఉపయోగాలు, వెల్లడిని తెలియచేయవలసివుంటుంది. వ్యక్తిగత డేటా ఖచ్చితముగా లేదా పూర్తిగా లేనట్లయితే డేటా ప్రిన్సిపాల్ దాని సవరణను కోరవచ్చును.

8. సమాచార భద్రత, గోప్యత నిమిత్తం సాంకేతిక, కార్యాచరణ రక్షణలు

వ్యవసాయ సమాచారంతో వ్యవహరించే అన్ని సంస్థలు సెక్యూరిటీ-బై-డిజైన్, ప్రైవసీ-బై-డిజైన్, ప్రైవసీ ప్రొటెక్టింగ్ టెక్నాలజీస్‌తో పాటు సమాచార భద్రత, గోప్యత కోసం సాంకేతిక, కార్యాచరపరమైన రక్షణలను ఏర్పాటు చేయాలి.

5. వ్యవసాయ సమాచార వర్గీకరణ

(1) పాలసీ పర్యవేక్షణ, పాటింపు నిమిత్తం డేటా మోడల్స్, డేటా బేస్‌లను రూపొందించడానికి మరియు సమాచార నిర్వహణ అధికారులు సమాచార స్వభావానికి తగిన ప్రయోజనం ఇవ్వడానికి వీలుగా దానిని సృష్టించిన లేదా వినియోగించదలచిన ప్రయోజనం ఆధారంగా ఇతర విషయాలతోపాటుగా వ్యవసాయ సమాచారాన్ని వ్యక్తిగత సమాచరం, బహిరంగ సమాచారం, అనామక సమాచారాలతోపాటు కొన్ని కేటగిరీలుగా వర్గీకరించవలసివుంటుంది.

సమాచార మూలం, సమాచారానికి వర్తించే నియంత్రణ వంటి లక్షణాలతో వివరించబడిన వ్యవసాయ సమాచారపు ఉదాహరణ జాబితా అనుబంధం-I లో సమకూర్చడం జరిగింది.

(2) పైన వివరించిన వర్గీకరణ సమగ్రమైనది కాదు. ఎఐపిలు, ఎఐయులు, డేటా సర్వీసు ప్రొవైడర్లు ఈ విధానానికి అనుగుణమైన అవసరమైన అంతర్గత నియంత్రణలను ఏర్పాటు చేయడానికి సమాచారాన్ని మరిన్ని వర్గాలుగా విభజించవచ్చు.

**6. సమైక్య శాఖీయ కమిటీ (ఐడిసి)**

(1) వ్యవసాయ శాఖ కమీషనర్ ఐడిసికి అధ్యక్షుడిగా వుంటారు మరియు ఐడిసి ఈ క్రింది శాఖల అధికారులతో ఏర్పాటు చేయబడుతుంది.

(ఎ) సాగునీరు & ఆయకట్టు ప్రాంతాభివృద్ధి (సిఎడి) శాఖ

(బి) ప్రణాళిక శాఖ

(సి) వ్యవసాయ & సహకార శాఖ

(డి) భూ పరిపాలన శాఖ

(ఇ) వ్యవసాయ శాఖ

(ఎఫ్) తెలంగాణ స్టేట్ రిమోట్ అప్లికేషన్ సెంటర్

(జి) సమాచార సాంకేతిక విజ్ఞాన, కమ్యూనికేషన్ల శాఖ

(2) 6(1)వ ఖండంలోని జాబితాలో చూపిన శాఖలకి అదనంగా, అవసరమని భావించినట్లుగా, వ్యవసాయ, ఉద్యానవన, సంబంధిత కార్యకలాపాలతో వ్యవహరించే ఏదేని ప్రభుత్వ శాఖ లేదా ఏజెన్సీ నుండి సంబంధిత అధికారులను అవసరం ప్రకారం ఆహ్వానించవచ్చును.

(3) ఐడిసి సమావేశాలకి ఛైర్‌పర్సన్ అధ్యక్షత వహించి, సాధారణ పర్యవేక్షణ అధికారాలను, ఐడిసి వ్యవహారాల నిర్వహణ అధికారాలను కలిగి వుంటాడు.

(4) అట్టి సమావేశాల కోరంతోపాటు, తమ వ్యవహారాల సౌలభ్యత కోసం తమ సొంత విధివిధానాలను ఐడిసి ఏర్పాటు చేసుకొనవచ్చును.

(5) ఏదేని కారణాలరీత్యా ఛైర్‌పర్సన్ ఐడిసి సమావేశానికి హాజరు కాలేకపోతే, వారు నామినేట్ చేసిన సభ్యుడు ఐడిసికి అధ్యక్షత వహిస్తారు.

**7. వ్యక్తిగత డేటా కలిగివుండే వ్యవసాయ డేటాను ప్రాసెస్ చేసే ఉద్దేశ్యాన్ని వర్గీకరించడం.**

(1) అనుబంధం – II లో ఈ విధానం క్రింద వ్యక్తిగత డేటాను ప్రాసెస్ చేసే ఉద్దేశ్యాలను ఐడిసి విస్తృతపరచాలి.

(2) వ్యక్తిగత డేటాను వినియోగించాలని ఉద్దేశించే ఏఐయులు, డిఎస్‌పిలు తమకు ఎటువంటి డాటా కావాలి, ఏ ప్రయోజనానికి కావాలి అనే వివరాలను, ప్రాసెసింగ్ ప్రారంభించే ముందుగానే తెలియ చేయాలి.

(3) వ్యక్తిగత డేటాకి సంబంధించి డేటా ప్రిన్సిపల్ ఆమోదాన్ని పొందిన మీదట మాత్రమే ఏదేని ఇతర అనుమతించదగిన ఉద్దేశ్యాల కోసం ఒక ప్రత్యేక ఉద్దేశ్యం కోసం సేకరించిన వ్యక్తిగత డేటాను ఉపయోగించనగును.

## 8. వ్యవసాయ డేటా షేరింగ్

సదరు డేటాను పంచుకోవడం లేదా షేరింగ్‌కు సంబంధించి ఏఐపిలు, ఏఐయులు, డేటా సర్వీసు ప్రొవైడర్లకి ఈ క్రింది షరతులు వర్తిస్తాయి.

ఎ. ఈ పాలసీ మరియు ఈ పాలసీలోని 9వ ఖండం క్రింద ఐడిసి జారీచేసినట్టి ప్రామాణిక నిర్వహణ కార్యవిధానాలను ఖచ్చితంగా అనుసరిస్తూ వ్యవసాయ డేటాను సేకరించి, పంచుకొని లేదా ప్రాసెస్ చేయవలెను.

బి. నిర్దిష్ట వ్యవసాయ డేటా సెట్ల కోసం ఎఐయులకు, డిఎస్‌పిలకు వివిధ స్థాయిలలో అందుబాటును సమకూర్చే విధంగా ఐడిసి అందుబాటు నియంత్రణ మార్గదర్శకాలను రూపొందించాలి. వ్యవసాయ డేటా సెట్ల వివిధ కేటగిరీలకు సంబంధించి ఎఐయులు, డిఎస్‌పిలకు అందించే అందుబాటు స్థాయిలను ఈ మార్గదర్శకాలు నిర్దేశించనగును.

సి. ఖజానా ఖర్చుతో ఏదేని ప్రభుత్వ ఏజెన్సీ సేకరించిన వ్యక్తిగతయేతర వ్యవసాయ డేటాను 9(ఇ) ఖండం క్రింద ఐడిసి జారీచేసిన ఎస్ఓపి క్రింద సంబంధిత శాఖ నియమిత అధికారి నిర్దిష్టపరిచిన విధంగా అట్టి విధానం నమూనాలో పంచుకోవలెను.

డి. రహస్య స్వభావం గల డేటాకి లేదా ఏదేని సంస్థ వాణిజ్య ప్రయోజనాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేయగల డేటాకి కూడా 8(సి) ఖండం వర్తించదు.

ఇ. ఐడిసి కొన్ని వ్యవసాయ డేటా సెట్లను గుర్తించవచ్చును, వాటికి సంబంధిత ఎఐపి సౌలభ్య రుసుమును ఛార్జ్ చేయవచ్చును. ఈ ఉపఖండం క్రింద ఎఐపిలు ఛార్జ్ చేయాల్సిన ఫీజు పరిమాణాన్ని అవసరమైన చోట ఐడిసి నిర్ణయించి ప్రకటించాలి.

## 9. వ్యవసాయ డేటాను నిర్వహించే ఏజెన్సీల కోసం ఎస్ఓపిలు

ఈ పాలసీ వర్తించే శాఖలతో ఐడిసి సంప్రదించి వ్యవసాయ డేటాను నిర్వహించడానికి ప్రామాణిక నిర్వహణ కార్యవిధానాలు (ఎస్ఓపిలు)లను జారీ చేస్తుంది. సదరు ఎస్ఓపిలలో వ్యవసాయ డేటాను నిర్వహించే ఈ క్రింది అంశాలకి సంబంధించి సముచితమైన కార్యవిధానాలు, మార్గదర్శకాలు, నమూనాలు చెక్‌లిస్టులు, విధానాలు చేరి వుంటాయి.

(I) డేటా నిర్వహణ అధికారులు

(i) శాఖ లేదా ఏజెన్సీ డేటా సంబంధిత కార్యకలాపాలను నిర్వహించడానికి, వ్యవసాయ డేటాను నిర్వహించే కార్యనిర్వహణ వర్గాలన్నింటికి మార్గదర్శకాన్నిచ్చేందుకు బాధ్యత వహించే డేటా నిర్వహణ అధికారిని ఈ పాలసీ వర్తించే ప్రతి ఒక్క శాఖ, ఏజెన్సీ నియమిస్తుంది.

(ii) డేటా నిర్వహణ అధికారుల అర్హతలు, నియామక విధానం, పాత్ర, బాధ్యతలపై ఐడిసి మార్గదర్శక సూత్రాలను జారీచేస్తుంది.

(II) డేటా సర్వీసు ప్రొవైడర్లు

(i) డిఎస్‌పిలను అర్హులుగా నిర్ణయించడానికి మరియు / లేదా అర్హుల జాబితాలో చేర్చడానికి సముచిత కార్యవిధానాలను, శాఖ, ఏజెన్సీల ద్వారా డిఎస్‌పిల నియామక నియమాలను ఐడిసి జారీచేస్తుంది.

(ii) డేటా సంకలనం, క్లీనింగ్, వివరించడం, యంత్ర రీడబిలిటీ కలిగి వుండేలా చూడటం వంటి విధులతోపాటూ, తదుపరి పంచుకోవడం, అందుబాటు కోసం మౌలిక డేటా (రా డేటా)ను వినియోగించదగిన డేటాలోకి మార్చడానికి అవసరమని భావించిన ఏవేని ఇతర కార్యకలాపాలను డిఎస్‌పిలు నిర్వహిస్తారు.

(III) డేటాను పంచుకోవడానికి సాంకేతిక విధానాలు

(i) ఏదైనా డేటాసెట్‌ను ఉపయోగించాలని కోరుకుంటున్న ఏదేని ఏఐయు లేదా డిఎస్‌పి సంస్థ ధృవీకరించబడిన నిర్దిష్ట వ్యవసాయ డేటాను పంచుకొని, పొందడానికి ఒక

నమూనా సాధారణ లైసెన్సింగ్ ఒప్పందంతోపాటు 5, 7వ ఖండాలలో నిర్దిష్టపరిచినట్టి వివిధ వర్గాలు, రకాల డేటాను పంచుకోవడానికి తగిన పద్ధతులపై సాధారణ సాంకేతిక మార్గదర్శక సూత్రాలను ఐడిసి జారీచేస్తుంది.

(ii) ప్రతి ఆరు నెలలకి ఒకసారి సదరు మార్గదర్శక సూత్రాలను సమీక్షించి, తాజా పర్చడమవుతుంది.

(IV) అందుబాటు నియంత్రణ

(i) అందుబాటు ఉద్దేశ్య ప్రాతిపదికన నిర్దిష్ట స్టేక్ హోల్డర్లకి అందుబాటులలో ఉంచడానికి లభ్యంగా ఉన్నట్టి డేటాసెట్ల రకాలపై ఐడిసి మార్గదర్శకాలను జారీచేస్తుంది.

(ii) ఈ మార్గదర్శక సూత్రాలను కాలానుగుణంగా సమీక్షించి, వార్షికంగా తాజా పరచడమవుతుంది.

(V) డేటా సెట్ల నాణ్యత

(i) సామర్థ్యాన్ని లేదా ఉద్దేశిత విలువను పొందడానికి సమగ్ర, నాణ్యమైన డేటాసెట్లను తయారు చేయాల్సిన అవసరం ఉంది.

(ii) డేటా అనునది ఖచ్చితంగా, తప్పిదాలు లేని విధంగా, సవరించదగినదిగా, పరిశీలించదగినదిగా, నమ్మదగినదిగా ఉండాలి.

(iii) వినియోగత, అంతర్గత నిర్వహణ ఉండేలా చూడడానికి నిర్దిష్ట ప్రమాణాలు/ ప్రోటోకాళ్లకు డేటా కట్టుబడి ఉండేలా వ్యవసాయ డేటా వినియోగదారులు చూసుకోవాలి.

(iv) నిర్దిష్ట ఉద్దేశాల కోసం ఉపయోగించదగిన సముచిత డేటా నాణ్యతను కలిగి ఉండడానికి అవసరమైన కనీస భద్రతలను, సాంకేతిక ప్రమాణాలను ఐడిసి ప్రకటిస్తుంది.

(VI) గుర్తింపు లేకుండా అనామకీకరణ చేయడం

(i) డేటా ప్రిన్సిపల్ యొక్క గోప్యతని రక్షించడానికి వ్యక్తిగత డేటాను తప్పకుండా గుర్తింపు లేకుండా అనామకీకరణం చేయాలి.

(ii) ప్రస్తావనలోని వ్యవసాయ డేటా రికార్డు పూర్తిగా వ్యక్తిగత డేటా లేదా వ్యక్తిగత, వ్యక్తిగతయేతర డేటాతో కూడి ఉన్నప్పుడు **9 (6)**(iii)వ ఖండం క్రింద ప్రకటించిన నిర్దేశాలు, ప్రక్రియల ప్రకారం గుర్తింపు లేకుండా అనామకీకరణను చేపట్టాలి.

(iii) దానంతటఅదే లేదా వ్యక్తిగతయేతర డేటాతో కలిపి ఏర్పడుతున్న వ్యక్తిగత డేటా అనామకీకరణ, గుర్తింపు లేకుండా చేయడానికి అనుసరించాల్సిన సముచిత సాంకేతిక నిర్దేశాలు, ప్రక్రియలను ఐడిసి ప్రకటిస్తుంది.

(VII) అమలు ఆవశ్యకతలు

(i) ఈ పాలసీ వర్తించే సంస్థలు, వ్యక్తులందరు, ఈ పాలసీ ఆవశ్యకతలను సంపూర్ణంగా అమలుచేసేలా చూడడానికి సముచిత చర్యలను చేపట్టాలి.

(ii) ఉల్లంఘనలను నివేదించడానికి అభ్యంతరాలపై ప్రత్యేక శ్రద్ధతో చర్య తీసుకునేలా చూడడానికి ఐడిసి సులభంగా నివేదించే నమూనాలను, ఆవశ్యకతలను నిర్దిష్టపరుస్తుంది.

(iii) ఈ విధానం నిర్దేశించే నిబంధనలను వాటి క్రింద జారీచేసినట్టి ఏవేని ప్రక్రియలను పాటించేలా చూడడానికి బాధ్యత వహించే అంతర్గత పాటింపు అధికారిని లేదా అధికారులను కలిగి ఉండడానికి ఏఐయులు, డిఎస్‌పిల కోసం ఐడిసి కూడా ఒక ప్రక్రియను నిర్దేశిస్తుంది.

(VIII) సామర్థ్య పెంపుదల

(i) ప్రభుత్వ ఐటిఇ&సి శాఖ సహకారంతో, **6**వ ఖండంలోని ఐడిసి భాగమైన శాఖలన్నింటిలో డేటా నిర్వహణ సామర్థ్యం పెంపుదల కోసం మార్గదర్శకాలను జారీ చేస్తుంది.

(ii) తదుపరి సామర్థ్య పెంపుదల కోసం, సంబంధిత శాఖలలోని అధికారులకోసం సెమినార్లు, వర్క్‌షాపులు, శిక్షణ, నైపుణ్య పెంపుదల కార్యక్రమాలను నిర్వహించడం అట్టి మార్గదర్శకాలలో చేరి ఉంటాయి.

## 10. ఫిర్యాదుల పరిష్కారం

(i) ఈ పాలసీ క్రింద వ్యవసాయ డేటాను ప్రాసెసింగ్ చేసే ప్రతి ఏఐపి, ఏఐయు, డిఎస్‌పి, ప్రభుత్వ శాఖ లేదా ఏజెన్సీ సమస్య పరిష్కార అధికారిగా ఒక సీనియర్ కార్యనిర్వహకుడిని నియమించాలి.

(ii) పాలసీ క్రింద వ్యవసాయ డేటా ప్రాసెసింగ్ ద్వారా నష్టపోయిన వ్యక్తి, సంబంధిత సంస్థ లేదా ప్రభుత్వ శాఖ లేదా ఏజెన్సీ ద్వారా నియమితుడైన సమస్యల పరిష్కార అధికారికి నిర్దిష్ట నమూనాలో ఫిర్యాదు చేయాలి.

(iii) సదరు ఫిర్యాదును పొందిన 30 పని దినాలలోపు సమస్యల పరిష్కార అధికారి ఫిర్యాదును పరిష్కరించాలి.

(iv) ఫిర్యాదును తగువిధంగా పరిశీలించిన మీదట సమస్యల పరిష్కార అధికారి ఈ క్రింది విధంగా ఆదేశిస్తారు:

(ఎ) పాలసీని ఉల్లంఘించే విధంగా ఉందని తెలుపుతూ డేటా ప్రాసెసింగ్‌ను నిలిపివేయాలని సంబంధిత సంస్థ లేదా ప్రభుత్వ శాఖ లేదా ఏజెన్సీకి ఆదేశిస్తారు.

(బి) సదరు సంస్థ లేదా ప్రభుత్వ శాఖ లేదా ఏజెన్సీ అనధికారికంగా యాక్సెస్ చేసిన డేటాను తొలగించడమని ఆదేశిస్తారు.

(v) సమస్యల పరిష్కార అధికారి చేపట్టిన చర్యతో ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందనట్లయితే లేదా ఫిర్యాదుపై సమస్యల పరిష్కార అధికారి చర్య చేపట్టకుండా 30 పనిదినాలు గడిచిపోయినట్లయితే, ప్రభుత్వం ఏర్పాటు చేసిన అప్పిలేటు ప్యానెల్ వద్ద ఫిర్యాదుదారుడు అప్పీలును దాఖలు చేయవచ్చు.

(vi) ఫిర్యాదును తగురీతిగా పరిశీలించిన మీదట, అప్పిలేటు ప్యానెల్ ఈ క్రింది విధంగా ఆదేశించగలదు:

(ఎ) పాలసీని ఉల్లంఘించే విధంగా ఉందని తెలుపుతూ డేటా ప్రాసెసింగ్‌ను నిలిపివేయాలని సంస్థ లేదా ప్రభుత్వ శాఖ లేదా ఏజెన్సీకి ఆదేశించగలదు.

(బి) సంస్థ లేదా ప్రభుత్వ శాఖ లేదా ఏజెన్సీ అనధికారికంగా చూసిన డేటాను తొలగించడమని ఆదేశిస్తారు.

(సి) సదరు పాలసీ ఉల్లంఘన పునరావృతం కాకుండా చూడడానికి సంస్థ లేదా ప్రభుత్వ శాఖ లేదా ఏజెన్సీ తగిన ప్రక్రియను చేపట్టాలి.

(vii) సమస్యల నిర్వహణకోసం నియమించబడిన కార్యాలయం లేదా అధికారుల సంప్రదింపు వివరాలను విస్తృతంగా ప్రచారం చేయాలి.

## 11. డేటా నిర్వహణ విధానం

హక్కులను పరిరక్షించే వాతావరణంలో పనిచేస్తూ దాని నుండి గరిష్ట విలువలను పొందాలనే ఉద్దేశ్యంలో తమ డేటాను నిర్వహించడానికి ఈ క్రింది మార్గదర్శక సూత్రాల ప్రాతిపదికన ఏఐయులు, డిఎస్‌పిలు సముచితమైన డేటా నిర్వహణ విధానాన్ని రూపొందించగలరు.

(i) **డేటా ఆర్కిటెక్చర్:** సంస్థ లోపల డేటాను అంతర్గతంగా ఏ విధంగా సేకరించి, నిల్వ ఉంచి, సమగ్రపరిచి, ప్రాసెస్ చేసి, వినియోగించడమవుతుందో నిర్వచించే ప్రమాణాలను, నియమావళిని, విధానాలను సంస్థ అమలు చేయవలెను. బాధ్యులైన వివిధ అధికారులు, డేటా నిర్వహణలో వినియోగించిన ప్రాసెస్‌లు, సాంకేతిక విజ్ఞానాన్ని సూచించే సమగ్రమైన డేటా ఆర్కిటెక్చర్‌ను పొందుపరచవలెను.

(ii) **మెటా – డేటా నిర్వహణ:** నిర్దిష్ట అందుబాటు నియంత్రణలతో మెటా–డేటా సమాచారాన్ని సేకరించి, నిర్వహించి, ప్రచురించడానికి సంబంధిత సంస్థ ఒక విధానాన్ని రూపొందించవలెను.

iii. డేటా నాణ్యత – ప్రమాణాలు, ఉత్తమ విధానాలను అనుసరించి, డేటా స్వచ్ఛతను, నాణ్యతను పరిరక్షించడానికి తగిన నాణ్యతను నిర్వహించడానికి ప్రమాణాలు, కార్యవిధానాలను అనురించాలి.

iv ఆడిటబిలిటీ – నిర్దేశిత ప్రయాణాల ప్రకారం, డేటా గవర్నెన్స్‌కు సంబంధించిన నిర్ణయాలు, ప్రక్రియలను ఆడిట్ చేయాలి.

v జవాబుదారీతనం – అధికారపరిధి, సాంకేతిక బృందాల మధ్య అదుపులూ, అన్వయాలూ ప్రవేశపెట్టే రీతిలో, సమాచారాన్ని రూపొందించిన వారి / సేకరించిన వారి మధ్య దానిని నిర్వహించిన వారు, వినియోగించినవారు, ప్రమాణాలను ప్రవేశపెట్టిన వారు మరియు అనుసరణ అవసరాల విధానంలో సంస్థ లోపల ఉన్న వేర్వేరు బృందాల జవాబుదారీతనాన్ని నిర్దిష్టపరచాలి.

## 12. మేధో సంపత్తి హక్కుల పరిరక్షణ (ఐపిఆర్)

i. వ్యవసాయ డేటాలో ఐపిఆర్ రక్షణ

(ఎ) ఒక డేటా బేస్ లేదా డేటాసెట్‌ను సంకలనం చేయడం ద్వారా మౌళిక డేటాను వినియోగించడానికి కొంత స్థాయి నైపుణ్యం లేదా సృజనాత్మకతను చూపే సంస్థలు **1957,** కాపీరైట్ చట్టం, దాని నియమాలకు అనుగుణంగా సంకలనం చేసిన డేటా బేస్ తగు విధంగా పరిరక్షింపబడింది అని చూడాలి.

(బి) సంకలనం చేయబడిన డేటాబేస్‌లు / వ్యవసాయ డేటా యొక్క డేటాసెట్‌ల కాపీరైట్ యజమానులు తమ కాపీరైట్ లైసెన్సు పొందినట్లయితే లేదా డేటా జీవితచక్రం అంతటా మూడవ పక్షానికి అప్పగిస్తే వారికి తగిన పరిహారం అందేలా చూడాలి.

ii. వ్యవసాయ అధికార పరిధిలోనే ఐపిఆర్‌ను పరిరక్షించడం.

డేటా లోని ఐపిఆర్ కాకుండా వ్యవసాయ రంగంలోని ఏదేని ఐపిఆర్ అయినా, (**12** (i) ఖండంలో నిర్దేశించినట్లుగా) వర్తింపదగు చట్టాల ద్వారా నిర్వహించబడాలి.

## అనుబంధం I : వ్యవసాయ డేటా రకాలకు సంబంధించిన వివరణాత్మక జాబితా.

*(పాలసీలోని 5వ ఖండాన్ని చూడండి)*

**వ్యవసాయ డేటా రకాలకు సంబంధించిన వివరణాత్మక జాబితా.**

| డేటా కేటగిరి | డేటా రకానికి సంబంధించిన వివరణ |
|---|---|
| వ్యయసాయ కార్యకలాపాలు, నిర్వహణ | 1. వ్యవసాయ పరపతి<br>2. వ్యవసాయ బీమా (ఇన్స్యూరెన్స్)<br>3. సరఫరా పరంపర – సంబంధిత డేటా<br>4. చర, స్థిర ఆస్తి డేటా<br>5. వ్యయసాయ యంత్రాలు<br>6. అనుసరణ – సంబంధిత డేటా |
| వ్యయసాయ ఉత్పత్తి | 1. విత్తనం / వంగడం రకం<br>2. విత్తిన క్షేత్ర నిర్వహణ తేదీలు<br>3. నీటి నిర్వహణ<br>4. తెగులు, వ్యాధి నిర్వహణ<br>5. పంట దిగుబడి డేటా<br>6. భూమి రికార్డులు<br>7. క్షేత్ర హద్దులు, జిఐఎస్, జిపిఎస్ డేటా<br>8. భూసార సామర్థ్యం / ఆరోగ్యం |
| సాధారణ వ్యయసాయ సేవలు | 1. శీతోష్ణస్థితి<br>2. వాతావరణం<br>3. పర్యావరణం<br>4. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు<br>5. మార్కెట్ ఇంటెలిజెన్స్ |

## అనుబంధం II : వ్యక్తిగత డేటాను కలిగివున్న వ్యవసాయ డేటాను ప్రాసెస్ చేసే ఉద్దేశం యొక్క వర్గీకరణ

*(పాలసీలోని 7వ ఖండాన్ని చూడండి)*

**వ్యక్తిగత డేటాను కలిగివున్న వ్యవసాయ డేటాను ప్రాసెస్ చేసే ఉద్దేశం యొక్క వర్గీకరణ**

| కోడ్ | ఉద్దేశం | వ్యక్తిగత డేటాను సేకరించే ప్రాసిసింగ్ ఉద్దేశ వివరణ |
|---|---|---|
| | వ్యవసాయ వర్తక ఉద్దేశాలు | |
| బి1 | వ్యవసాయ పరపతి | • రుణ అర్హత అంచనా మరియు రైతులకు స్వల్ప, మధ్యకాలిక, దీర్ఘకాలిక రుణాలను అందించడం, రికవరీ వంటి సంబంధిత ప్రక్రియలు.<br>• బదలాయించదగిన గిడ్డంగి రసీదు (ఎన్‌డబ్ల్యుఆర్) ఆధారంగా రైతులకు రుణాలను అందించడం. |
| బి2 | బీమా | • పంట బీమా వర్తింపును సమకూర్చడం, నిర్వచించిన ప్రమాణాలకు అనుగుణంగా హామీ ఇవ్వబడిన మొత్తాన్ని పంపిణీ చేయడం.<br>• వ్యవసాయ యంత్రాలకు బీమా వర్తింపును సమకూర్చడం. |
| బి3 | లాజిస్టిక్స్ | • ఇన్‌పుట్‌ల రవాణా, వ్యవసాయ ఉత్పత్తి కోసం రైతులకు అందిస్తున్న లాజిస్టిక్ సర్వీసులు. |
| బి4 | స్టోరేజి – సంబంధిత సర్వీసులు | • పంట కోత తర్వాత రైతులకు సాధారణ మరియు శీతలీకరణ స్టోరేజి సౌకర్యాలను సమకూర్చడం. |
| బి5 | మార్కెటు – సంబంధిత సర్వీసులు | • తమ ఉత్పత్తిని విక్రయించడం కోసం భౌతికంగా లేదా డిజిటల్‌గా మార్కెట్లను ఉత్పత్తిదారులకు అందుబాటులోకి తేవడం. |

| | | |
|---|---|---|
| | | ● హైపర్ - స్థానిక మార్కెటు ఇంటిలిజెన్స్‌తో సహా ఉత్పత్తిని విక్రయించడానికి సంబంధించి వ్యక్తిగత సర్వీసులను అందించడం. |
| **బి6** | చెల్లింపు సేవలు | ఈ ప్రమాణంలో నిర్దేశించిన ఉద్దేశాలకు సంబంధించిన లావాదేవీల నుండి ఉత్పన్నమయ్యే ఎలక్ట్రానిక్ చెల్లింపులు, రాబడులకు వీలు కల్పిస్తున్నది. |
| వ్యవసాయ ఉత్పత్తి ఉద్దేశాలు | | |
| **పి1** | వ్యవసాయ సలహాలు | ● వాతావరణం, ఇన్‌పుట్‌లు మరియు మంచి వ్యవసాయ పద్ధతులకు (జిఎపి) సంబంధించి రైతు ఉత్పత్తి, ఉత్పాదకత మరియు లాభదాయకతను పెంపొందించడానికి అవసరమైన వ్యక్తిగత సలహా సేవల మొత్తం శ్రేణి.<br>● డిజిటల్ విజ్ఞాన సేవలు |
| **పి2** | చీడలు, తెగుళ్ళ నిర్వహణ | ● చీడలు, తెగుళ్ళ అంచనా మరియు తగిన ముందు జాగ్రత్త చర్యలపై సలహాలను అందించడం<br>● చీడలు, తెగుళ్ళను వాటి వాస్తవ దాడులను నియంత్రించడానికి సంబంధించిన సేవలు |
| **పి3** | నీటి నిర్వహణ | సూక్ష్మ సాగునీటి, ఆపద్ధర్మ సాగునీటితో సహా నీటి పారుదల పద్ధతులకు సంబంధించిన సేవలు మరియు సలహాలు. |
| **పి4** | నాణ్యత హామీ | ● ఇన్‌పుట్స్, వ్యవసాయ ఉత్పత్తులపై నాణ్యత అంచనా మరియు హామీ సేవలను అందించడం.<br>● వ్యాపారులు అంతిమ వినియోగదారులకు వ్యవసాయ ఉత్పత్తుల కోసం సేవలను అందించడం. |

| | | |
|---|---|---|
| పి5 | భూసారం | • భౌతిక, ఎలక్ట్రానిక్ పద్ధతులలో రైతులకు భూసారకార్డులు (ఎస్‌హెచ్‌సిలు) జారీ చేయడం.<br>• క్షేత్ర పరిశీలనలో రిమోట్ సెన్సింగ్ విధానాలతో భూసారాన్ని పర్యవేక్షించడం |
| | సాధారణ వ్యవసాయ సేవలు | |
| జి1 | ప్రయోజనాలు | • కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం మరియు ఎన్‌జిఓల ద్వారా నగదు, వస్తు రూపంలో రైతులకు ప్రయోజనం అందించడం. |
| జి2 | భూరికార్డులు | • భూరికార్డుల నిర్వహణ, భూమిపై హక్కుల రికార్డు.<br>• జిఐఎస్, జిపిఎస్‌ను వినియోగిస్తూ జియో రిఫరెన్సింగ్‌తో సహా వ్యవసాయ భూభాగాల క్షేత్ర సరిహద్దులను నిర్దిష్టపరుస్తూ డిజిటల్ పద్ధతిలో భూముల రికార్డులను రూపొందించి, నిర్వహించడం. |
| జి3 | పరిశోధన | క్షేత్ర స్థాయిలో ప్రయోగాత్మక మరియు ప్రదర్శన అవసరమయ్యే అనువర్తిత పరిశోధనతో సహా వ్యవసాయ పరిశోధన |
| జి4 | ఆవిష్కరణ | ఎఐ, ఎంఎల్, ఐఓటి వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో సహా వినూత్న పరిష్కారాలను పరీక్షించడాటకి అవసరమైన అనామకీకరణ లేదా గుర్తించబడని పరిస్థితులలో తయారు చేసిన నమూనా డేటా. |
| జి5 | విద్య | వ్యవసాయ విద్య కోసం అవసరమైన డేటా. |
| జి6 | డేటా ప్రిన్సిపల్ ఉపయోగం | వ్యవసాయ ప్రక్రియలోని వివిధ దశల వద్ద పర్యవేక్షణ, నిర్ణయం తీసుకోవడం కోసం డేటా ప్రిన్సిపల్ వినియోగం కోసం అవసరమైన డేటా. |